4. దరకాస్తులోబాటు ఈ క్రింది సర్టిఫికేట్లను అభ్యర్థులు దాఖలుపర్చవలెను.
[ఎ] నిర్ణీతఫారములో ఫిజికల్‌ఫిట్‌నెస్ సర్టిఫికేట్.
[బి] వాక్సినేషన్ సర్టిఫికేట్ లేదా గడచిన 3 ఏండ్లలోని రీ—వాక్సినేషన్ సర్టిఫికేటు.
[సి] పుట్టినతేది సర్టిఫికేటు/స్కూలు ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేటు.
[డి] చేటివిటీ/రెసిడెన్సి సర్టిఫికేటు పాండిచేరి కేంద్రపాలిత(ప్రాంత రెవెన్యూ శాఖకు చెందిన తహసిల్దారు/డిప్యూటీ తహసిల్దారు నుండి తీసుకొన్న సర్టిఫికేటు.
[ఎస్] తాము చివరగా చదివిన స్కూలునుండి పొందిన కాండక్టు సర్టిఫికేటు/గజిటెడ్ ఆఫీసరు ఎం.ఎల్.ఎ. లేక ఎం.పి. నుండి పొందిన కాండక్టు సర్టిఫికేటు.

5. పరీక్ష: పై నిబంధనలను సంతృప్తి పర్చగల అభ్యర్థులు పాండిచేరి/కారైకల్/మాహే/యానాంవద్ద తర్వాత తెలియజేసే తేదీలో వ్రాతపరీక్షకు హాజరుకావలెను.

6. స్టయిఫండు: అభ్యర్థినులకు నెలకు రు 100 వంతున స్టయిఫండు చెల్లించబడును. వారికి ఉచితనివాసవసతి కల్పించబడును. బోర్డింగ్‌ఛార్జీలను ఎవరివారు భరించుకొనవలెను.

7. ఎన్నికైన అభ్యర్థినులు, నర్సెస్ ట్రైనింగ్‌స్కూలులో చేరుటకుమునుపు ఫైనల్ పరీక్ష ఉత్తీర్ణులైన తర్వాత పాండిచేరి కేంద్రపాలిత ప్రాంతంలోని ఏ ప్రభుత్వ వైద్యశాలయందైనను స్టాఫ్‌నర్సుగా మూడుసర్ల సంవత్సరాలకు తగ్గకుండా పనిచేయగలమని, ఆ విధంగా పని చేయలేనపుడు, అట్టిమూడుసర్ల సంవత్సరాలలోనూ వారుపనిచేసినట్లయితే చెల్లించబడగల జీతము మరియు బత్తెములను, కాంట్రాక్టును భంగపర్చిన కాలమునకు చెల్లించగలమని అగ్రిమెంటు వ్రాసియివ్వవలెను.

8. దరకాస్తులు స్వీకరించుటకు ఆఖరుతేది 31—5—1978. నిర్ణీత దరకాస్తు ఫారములు అభ్యర్థినులు స్వయంగాలేక పోస్టుద్వారా స్థానికులైనవారైనా, స్టాంపులు గల కవరును వంపినవారికి సరఫరా చేయబడును.

9. అభ్యర్థినులందరినుండి [పెద్యాలు కులములు, పెద్యాలుతెగలకు మినహా] పరీక్షా రుసుంక్రింద రు. 3 [మూడు రూపాయలుమాత్రం] వసూలు చేయబడును. ఈ నిర్ణీత రుసుమును క్రాస్‌చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరుద్వారా ది మెడికల్ సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్‌హాస్పిటల్, పాండిచేరివారి [హోదాకు మాత్రమే] పేర్న దరకాస్తుకు జతపర్చవలెను.

10. పోస్టల్‌ఆర్డరును దరకాస్తుతో పిన్‌చేయవలెను. అది ఏవిధంగామనలిగియుండరాదు. ఎటువంటి యితర్వాతలు, తుడుపులు, సవరణలు వుండరాదు. ఈ ప్రకటన తేదికంటే ముందుతేదితోగల క్రాసుచేసిన పోస్టల్‌ఆర్డర్లు మరియు, డేటుస్టాంపు, పోస్టుఆఫీసు ముద్రలేని పోస్టల్‌ఆర్డర్లు అంగీకరించబడవు. చెల్లించబడిన రుసుం తిరిగి ఎట్టి పరిస్థితిలో వాపసు యివ్వబడదు. ఇండియన్‌పోస్టల్‌ఆర్డరు జతపర్చుకున్నవారు, పెద్యాలుకులములు, పెద్యాలు తెగలకు చెందినట్లయితే, ఆ విషయాన్ని ధృవపరుస్తూ తగిన సర్టిఫికేటును దరకాస్తుతో జతపర్చుకున్నవారు, సక్రమంగాలేని పోస్టల్‌ఆర్డరు జతపర్చినవారు, అసంపూర్తిగాగలదరకాస్తులవారు, అవసరమైన సర్టిఫికేట్లు జతపర్చబడని దరకాస్తులను నిరాకరించెదరు.

11. అన్ని విధముల సక్రమంగా భర్తీచేసిన దరకాస్తులను ఈ క్రింది సంతకపుదారునికి, పై సూచించినట్లుగా గడువుతేదికిలోగా చేరునట్లు పంపవలెను.

మెడికల్ సూపరింటెండెంట్.

ఆగ్నేయ రైల్వే

వేసవి ప్రత్యేక రైళ్లు

వేసవికాలంలో ప్రయాణికుల రద్దీని తగ్గించుటకుగాను, ఆగ్నేయ రైల్వేల పావురా మద్రాసుల మధ్య వాలుగు ప్రత్యేక జంటరైళ్లు, పావురా—బొంబాయి మరియు పావురా అహ్మదాబాదుల మధ్య రెండు ప్రత్యేక జంటరైళ్లు, తగినంత మంది ప్రయాణికుల రద్దీయున్నచో 1, 2 తరగతుల సౌకర్యాలు గల ఈ క్రింది వివరములు గలిగిన రైళ్లను యిరు రైవేలు నడుపుటకు నిర్ణయించబడినవి.

ఎ. పావురాసుంచి మద్రాసుకు మరియు వెనుకకు —

| నుండి | | |

గంటల పంచాంగం

1978 మే 12 శుక్రవారం

శ్రీ శాలివాహన శకము ఎం. వైశాఖ శుద్ధ పంచమి సా. 7–33 పునర్వసు పూర్తి, వర్జ్యం సా. 4–59 ల 6–47 కు.

1978 మే 13 శనివారం

శుద్ధ షష్ఠి రా. 9–58, పునర్వసు ఉ. 6–29, వర్జ్యం మ. 3–28 ల 5–16 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేరుమని యొణరించిన
నరవర యా ప్రియనామ! లని పలంబులకెక్కు బొరలికి నని పేయుకునికి
నరాయణుమ! నెరవి ధర్మవిధానులకెల్లన్
(సుమారు రంతా!)

శ్రీ కాళయుక్త నామ వైశాఖ శుద్ధ పంచమి శుక్రవారం

మోరో హత్య

ఆల్జోమోరో హత్య ప్రసంచం అతలాకుతలానికి చలనం కలిస్తోంది. ఇటలీలో రెడ్ బ్రిగేడ్ అనే పేరు పెట్టుకున్న కొందరు దౌర్జన్య వాదులు ఇటలీ క్రిస్టియన్ డెమొక్రాట్ పార్టీ నాయకుడిని పట్టుకుని దౌర్జన్య వాదుల నాయకుడు లేనాతో కుర్చీయో విడుదలకోసం బేరం పెట్టారు. ప్రభుత్వంవారు. లొంగకపోవడంతో మోరో తమ ప్రాణాలు కోల్పోయారు. పాశ్చాత్య దేశాలలో స్వేచ్ఛ తక్కిన చోట్ల కన్నా అధికంగా ఉన్న విషయం అందరికీ తెలిసిందే పాశ్చాత్య సమాజాలలో పేరాలు, దౌర్జన్యాలు కూడా అధికంగా ఉన్నాయని కొందరు బాధపడుతూ ఉంటారు. అయితే ఆల్జోమోరోని చంపినవారు పాశ్చాత్య సంస్కృతిని వ్యతిరేకించే వామపక్షవాదులుగా చెలామణి అవుతున్నారు. విప్లవవాదులుగా అభినయిస్తూ పోలినిస్తులని కూడా పిలుస్తున్నారు. ఆఫ్రికాలోకాని, ఏషియాలో కాని గెరిల్లా యుద్ధాలు నిర్వహించేవారు. సామాన్యంగా నలుగురున్న పరిభాషలో దక్షిణపక్షంవారు కారు. వీరికి వామపక్షం వారమని చెప్పుకునే వారి మద్దతు లేకపోలేదు. ఆహింసా పద్ధతిద్వారా మార్పుని తీసుకురాలేమని వాదించేవారు చరిత్రలో జరుగుతున్న దానినంతా గమనించటానికి ప్రయత్నిస్తే మంచిదని అనిపిస్తున్నది. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో హింసకు తిప్పుడూ తక్కువలేదు. అక్కడ నల్లజాతి వారు అల్పసంఖ్యాకులు. వారు చాలాకాలంగా దారుణమైన వివక్షణకి గురిఅవుతూ వచ్చారు. కాని, ఇటీవల కాలంలో పెద్ద హింస లేకుండానే వారిపరిస్థితి కొంచెం మెరుగుపడుతుందనవచ్చు. భారత దేశంలో మహాత్మా గాంధీ మొదలు పెట్టిన శాంతియుత సహకార పరికరణ ఉద్యమం నీతి సాధించగల్గిందో అందరికీ తెలుసు. ఇటలీలో రెడ్ బ్రిగేడ్ వారికీ, అక్కడి కమ్యూనిస్టు పార్టీకి పడదు. ("నీతి చెడితే అంతా మంచిది" అన్న నినాదానికి నిరదళంవారు నుంచి ప్రచారం కల్గిస్తున్నారు.) ఇటలీలో ప్రాంతీయ అసమానతలు జీవన ప్రమాణాలలో వ్యత్యాసాలు అధికంగా ఉండటం ఆ దేశంలోని సమస్యలను ఎక్కువ చేస్తున్నాయని విదేశీ పాశ్చాత్య వ్యాఖ్యాతలే అంటున్నారు. ఇటలీ కమ్యూనిస్టు పార్టీ కొంత స్వతంత్రంగా ప్రవర్తించడం ప్రారంభించింది కాని రాజకీయం మార్పుగా లేదని ఇటువంటి వ్యాఖ్యాతలు అభిప్రాయపడ్డారు. క్రిస్టియన్ డెమొక్రాట్ పార్టీకి జనంలో గౌరవం ఉన్నట్టు తోచదు. ఆల్జోమోరో నిర్బంధం నుంచి విడుదలకోసం రాసిన లేఖలను చదివి చాలా మంది వ్యాఖ్యానించినట్టు తెలుస్తుంది. కొన్ని పరిస్థితులు దుర్భరంగా వున్నపుడు వాటినితొలగించటానికి హింసతప్ప వేరే మార్గం లేదన్నవాదం కొంత కాలంపాటు కొందరికి సచ్చవచ్చు కాని శాశ్వత వాదం వలన ఉత్పన్నమయ్యే హింస కూడా త్వరలో దుర్భరం కాక తప్పదు. ఎంత చెడినా ఆల్జోమోరో వంటివారు ఈ విధంగా మరణించడం హర్షదాయకం కాలేదు. ఈ హత్య ఫలితంగా ప్రపంచం అంతటా కొత్త చైతన్యం రాగలదని ఆశించాలి.

ప్రాణవాయువు లేకుండా ఎవరెస్ట్ శిఖరాన్ని చేరుకున్న అస్ట్రియన్లు

(ఈ క్రింది వార్తాకారి సమస్యలు పంపినవా రందరికి ఒక నెల రోజులపాటు ఆంధ్రపత్రికి సంపాదకులు నుకుర్యాన్ని బట్టి విజయవాడ — హైదరాబాద్. విడివిడిగా ఏదో ఒకటి సంపగలమని ఈ సమస్య పోస్టుకార్డుల సంపిన మాత్రమే ప్రాసినందవలయును.)

మదేవారిపలెలో...

. . . . కరెంటు ఉంది. వీధి దీపాలు ఉన్నవి.

మద్దివట్ల సుబ్రహ్మణ్యశాస్త్రి, రామానాయుడు కుమారుడు, మద్దివారిపల్లె, కావూవరం కొత్తపేటపోస్టు (తిత్తూరు)

చిత్తూరు సమస్య

జనాభా 1500 దాకా ఉంటుంది. బస్ సౌకర్యం లేదు. 8 కి. మీ. నడిచి పోవాలి.

ఏ సత్యనారాయణరావు, చిత్తూరు, రామన్నపేట తాలూకా, (నంగొండ)

చినకొత్తలంక కొరత

పంచాయితీ ఎర్పడి పది సంవత్సరాలయింది కార్యాలయం లేదు

పొత్తూరి కాశీ విశ్వనాథవర్మ, సత్య నారాయణ రాజా కుమారుడు, చినకొత్తలంక, పుమ్మిడివరం తాలూకా, తూ. గో.

పార్లమెంటు కాంగ్రెసుపార్టీ పదవులకు పోటీల వివరాలు

న్యూఢిల్లీ, మే 11: కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కోశాధికారిగా శ్రీ కరణ్‌సింగ్, కార్యదర్శిగా శ్రీ రవీంద్రనాథ్ ద్వివేది (రాజ్యసభ) పోటీ లేకుండా ఎన్నికైనట్లు ప్రకటన జరుగుతుంది. ఈ ఇరువురే చెల్లదగిన నామినేషన్లుగా పరిగణంచబడ్డాయి.

లోక్‌సభ తరపున శ్రీయుతులు కె. డోపాలి, లోయిసింగ్, ఎస్. రాయ్, కె. పి. ఉన్నికృష్ణన్, కె. లక్ష్మన్ రెండు కార్యదర్శి పదవులకు పోటీ చేస్తున్నారు.

ఖట్మండు, మే 11: ఏ జడబోసు ప్రాణవాయువు అవసరం లేకుండానే ప్రపంచంలో కల్లా ఎత్తయిన ఎవరెస్టు పర్వత శిఖరాన్ని అధిరోహించడంద్వారా ఆస్ట్రియన్ బృందం సభ్యులు శ్రీ రెనాల్డ్ మెస్నర్, శ్రీ పీటర్ హాబ్లర్ పర్వతారోహణలో చరిత్ర సృష్టించారు.

టూరిజంశాఖ ప్రతినిధి ఒకరు విలేఖరులతో మాట్లాడుతూ ఈ ఇరువురు 7895 మీ. ఎత్తున గల తమ 4 వ శిబిరం నుంచి ఈ శిఖరాన్ని చేరుకోవడానికి 6 గంటలు పట్టిందని తెలిపారు. మోకాలులోతుమంచులో కాళ్లు ఈడ్చుకుంటూ వారు తమ సాహస యాత్ర సాగించారు. శిఖరంపై తమజాతీయ పతాకాలు నిలిపి వాయాచిత్రాలు తీస్తూ కాస్సేపు గడిపారు. ఆ పిదప 5 వ శిబిరానికి తిరిగి వచ్చారు.

ప్రాణవాయువులేకుండా అంత ఎత్తున పుట్టి పోటుకు మానవుడు ప్రయాణించగలడా, జీవించగలడా? అనే సమస్యను ఈ ఇరువురూ ఈ యాత్రతో పరిష్కరించ గలిగారు.

లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు రు 30 కోట్ల వ్యయం

న్యూఢిల్లీ, మే 11: 1977 మార్చిలో లోక్‌సభ ఎన్నికలను నిర్వహించటానికి, వోటర్ల జాబితాలను తయారు చేయటానికి రు.29.8 కోట్లు ఖర్చు అయినట్లు న్యాయశాఖమంత్రి శ్రీ శాంతిభూషణ్ లోక్‌సభలో తెలిపారు.

ఈ మొత్తంలో మేఘాలయ వోటర్ల జాబితాను తయారు చేయటానికిఅయిన ఖర్చును చేర్చలేదన్నారు. లోక్‌సభ ఎన్నికలను, శాసనసభ ఎన్నికలను ఒకసారి జరిపే ప్రతిపాదన ప్రభుత్వం పరిశీలనలో లేదని శ్రీ రామజీవన్ తెలియపర్చారు.

ఈ నాయక పదవికి శ్రీ హితేంద్రదేశాయ్, శ్రీ హెన్రీ ఆస్టిన్ (లోక్‌సభ) శ్రీమతి లీలా దామోదరన్, శ్రీ డి. పి. సర్దేశాయ్ (రాజ్యసభ) పోటీలో నిలిచారు. ఇవాళ ఉప సంహరణలకు తుది రోజు. పోలింగు శుక్రవారం జరుగుతుంది. క

తత్త్వతేజోరాశి-జగద్గురువు-ఆదిశంకరులు

అనేక శతాబ్దాలు గడిచినా శ్రీ ఆదిశంకరుల మహిమ అణుమాత్రమూ తగ్గలేదు. ఈ వైశాఖ శు 5నాడు శంకర జయంతి భారతదేశమంతటా వైభవోపేతంగా జరుపుకుంటారు.

ఆదిశంకరాచార్యుల జీవితాన్ని గురించి చరిత్ర మనకు కొంతవేమే తెల్పుతున్నది. ఆయన కాలము—స్థలమును గూర్చి కూడా అనేక వాదోపవాదాలు నేటికీ సాగుతూనే ఉన్నాయి.

ఆయన క్రీ. శ. 9వ శతాబ్దంలో అవతరించినట్లు చారిత్రికులు విశ్వసిస్తున్నారు. కేరళ రాష్ట్రంలోనిపూర్ణానదితీరాన ఉన్న "కాలటి" గ్రామంలో నంబూదరీ బ్రాహ్మణ కుటుంబంలో "ఆర్యాంబా—శివగురువు"లనెడి పుణ్యదంపతులకు పుత్రుడుగా అవతరించినట్లు చారిత్రికుల మతము. ఆయన దేశసంచారాలను గూర్చి యెన్నో గాథలుండవచ్చేగాని, అయన కృషి మన జీవితంలోనూ, చరిత్రలోనూ శాశ్వతంగా నిలిచింది.

పరమశివుని వరప్రసాదం వల్ల వైశాఖ శు 5 ఆదివారం ఆర్ద్రానక్షత్రం నాడు ఆదిశంకరులు ఆర్యాంబ కిర్పుమున అవతరించారు. తలిదండ్రుల పోషణలో శంకరులు అల్లారుముద్దుగా నాలుగేండ్లు పెరిగారు. 5వ యేట తండ్రి పరలోక గతుడు కాగా దుఃఖిస్తున్న తల్లికి తత్త్వబోధ చేసి ఆ బాలుడు అసిం దుఃఖాన్ని మాన్పాడు. ఆ చిన్నవయసులోనే ఆ బాలుడు విద్యలన్నీ నేర్చి గురువుల అనుగ్రహానికి పాత్రుడై అసమాన ప్రతిభ శాలి అని అందరిచే ప్రశంసింపబడేవాడు. 8 ఏండ్ల వయస్సులో తల్లి ఆయనకు ఉపనయనం చేసింది. తర్వాత కూడ విద్యాభ్యాసం చేసి, అత్యంత మహిమాఢ్యుడయ్యాడు.

శంకరులు బదరికాశ్రమంలో ఉన్నప్పుడు వ్యాసమహర్షి ఆయన మహిమను పరీక్షించదానికి వృద్ధబ్రాహ్మణ వేషంతో వచ్చి ఆయనతో శాస్త్రవాదం చేశారు. 8 రోజులు వాదించిన తర్వాత ఆ వృద్ధుని ప్రతిభకు అబ్బురపడి శంకరులు, ఆతడు వ్యాస భగవానుడుగా గుర్తించి నమస్కరింపగా వ్యాసులు ప్రత్యక్షమై శంకరుల ప్రతిభను ప్రశంసించి మరో 16 ఏండ్లు ఆయుష్షు వృద్ధిఅయ్యేలాగు వరం ప్రసాదించాడు. అల్పాయుష్కులుగాలైన శంకరులకు ఈ వరప్రభావం చేత 32 సం. వరకు ఆయుష్షు పెరిగింది. వరం ఇచ్చి వ్యాసులు "నీవు జగత్తులో ధర్మాలాలను ఖండించి వైదికమతాన్ని స్థిరంగా స్థాపించి ఈ యాయుష్షును సార్థకం చేసుకో! నీకు ఈ లక్ష్యసిద్ధిలో తప్పక విజయం కలుగుతుంది. నీవు జగద్గురువుడవై విలసిల్లుతావు అని దవించి అంతర్ధానం చెందాడు.

గురుని ఆజ్ఞచేత శంకరులు కాశీకి వెళ్లి అద్వైతమత ప్రచారం చేశారు. ఒకనాడు గంగాస్నానం చేసి శంకరులు వస్తుండగా, కాశీ విశ్వనాథస్వామి ఆయనను పరీక్షించాలని తనమాయచేత చండాలుడుగా శంకరులకు కనబడ్డాడు. ఆతణ్ణిచూసి శంకరులు "దూరంగా పొమ్ము అన్నాడు. అది విన్న ఆ మాయా చండాలుడు — "నా అన్నమయ దేహాన్ని దూరంగా పొమ్మంటే — నీ దేహమూ అన్నమయమే అన్నమే పొమ్మంటే అది సర్వవ్యాప్తి కదా? ఒక చోటినుంచి మరొక చోటికి అది పోవడం ఎలా సంభవిస్తుంది ? కాబట్టి యీ రెండింటిలో దేన్ని నీవు దూరంగా పొమ్మంటున్నావు? అన్నారు. శంకరులు అదివిని "ఇతడు సామాన్య చండాలుడు కాదు, మహాత్ముడేదివిచ్చుంచుకొని ,"మనీష పంచకం" అనే పేరులో—

"చండాలోస్తు సతు ద్విజోస్తు గురురిత్యేషా మనీష మమ అనే మకుటంతో శ్లోకాలు చెప్పారు. అంటే చండాలుడైతేనేమి? బ్రాహ్మణుడైతేనేమి? అందరి చైతన్యమూ పరమాత్మ స్వరూపమే కాబట్టి, అందరూ సాక్షి గురువులే అని భావము. దనివల్ల శంకరులకున్న సర్వమానవ సమతాదృష్టి, అద్వైత గౌరవ భావాలు సాటిలేనివని లోకానికి వెల్లడయ్యాయి. అలాంటి సమత, సర్వజీవ్యైకత్వాన్ని ప్రతిపాదించే అద్వైత సిద్ధాంతంలోనే ఉన్నది.

శంకరులు శైవ, వైష్ణవ, శాక్తేయ పౌర, గాణాపత్య, కాపాలికములు అనే ఆరుమతాలను స్థాపించి మతాన్ని స్థాపనాచార్యులైనారు. నేలకూలిన ఋషులు సేవించగా కాశ్మీరంలో సర్వజ్ఞపీఠంలో వెలిశారు. పద్మపాదుడూ, సురేశ్వరుడూ, తోటకుడూ హస్తామలకుడు అనే నల్వురు శిష్యులో దేశమంతటా అద్వైత మత ప్రచారం చేశారు. ఈ నలుగురేకాక ఇతరులు కూడ శిష్యులుగా చేరి మత ప్రచారం చేశారు.

శంకరులు దక్షిణాన శృంగేరిలో శారదాపీఠం, పశ్చిమాన ద్వారకలో శారదాపీఠం, ఉత్తరాన బదరీక్షేత్రంలో జ్యోతిర్మఠం, తూర్పున పురీ జగన్నాథ క్షేత్రములో గోవర్ధనమఠం అని నాలుగు పీఠాలు స్థాపించారు. తత్పీఠాధిపతులు ఈనాటికీ శంకరులు కాంచినమార్గంలో అద్వైతమత ప్రచారం సాగిస్తున్నారు.

అన్నిటికన్న ఆశ్చర్యమందమే ప్రధానమనుకునే వారని, ఈర్ష్య ద్వేషాలు కారణాలుగా ఆవరించే వివాదాల జీవితంలో ప్రధానాలనుకునే వారు, పరిహసించుతూ, పోరాటాలతో పరస్పర దేవాలతో ద్వేషితో ఆణుయుద్ధాలవల్ల కలిగే భయంకర పరిణామాలనూ యీ ప్రపంచానికి ఆధ్యాత్మికంగానూ, అధిభౌతికంగానూ తరణోపాయం అద్వైత సిద్ధాంతానికలదం లక్ష్యాలే. దానిని ఆచరణలో పెట్టుకోవడమే పరమపురుషార్థము. అదొక్కటే అన్ని సంసార బంధాలకు పరిష్కారం చూపించగలదు. ఈ నాస్తిక ప్రపంచంలో అనేక విభేదాలను రూపుమాపి నాస్తికతను ధ్వంసం చేసి, పాశ్చాత్యానందం కలిగించే వికల్పాన్ని సాధించడానికి మార్గంలో నడుస్తూ మనం అలాంటి లక్ష్యసిద్ధికై ప్రయత్నించినవాడే మహాకాముడ్మికమైన అనంత సుఖాన్ని అనుభవించగలుగుతాము.

వోమ్ అసతోమాసద్గమయ
తమసో మా జ్యోతిర్గమయ
మృత్యోర్మా అమృతంగమయ
వోమ్ పరమాత్మా ! అసత్యం నుంచి సత్యానికీ, చీకటి నుంచి ప్రకాశానికీ, మృత్యువు నుంచి మోక్షానికి మన్ను కానిపాముము!

వోమ్ తత్ సత్.

—కప్పగంతుల లక్ష్మణశాస్త్రి.

లేఖలు

వికలాంగులకు నిరుద్యోగభృతి

అర్యా, నిరుద్యోగులైన వికలాంగులు ఎంతోమంది ఉన్నారు. వీరిలో చాలా మంది ఆర్థికమందగా వెనుకబడిన వారు. వీరు షెడ్యూల్డు కులాలు, తెగలవారికన్నా కూడా ఎంతో శక్తిహీనులు. వీరికి జి. ఒ. ప్రకారం చూస్తే ఉద్యోగాలలో గాని, ఎద్దాలయాలలోగాని 3 శాతం రిజర్వేషన్ ఉన్నట్టు తెలుస్తున్నది. కాని ఆచరణలో ఎంతవరకు అమలు గురుగుతుందను విషయము అధికారులకే తెలుసు. షెడ్యూల్డు కులాలు, తెగలవారి విషయములో ప్రభుత్వము ఏ విధంగా శ్రద్ధ తీసుకొంటుందో అదేవిధంగా ఈ వికలాంగుల విషయములో కూడ తగిన శ్రద్ధ తీసుకోవలసినదిగా కోరుచున్నాను. వికలాంగుడని ఒక సర్టిఫికేట్ ఇవ్వడము ముఖ్యము కాదు. "నేను శక్తి హీనులను ఎందుకు పనికిరాము అన్న భావన వారినుండి పారద్రోలుట ముఖ్యము. ముఖ్యమంత్రి గారైన చెన్నారెడ్డిగారు వికలాంగుల విషయములో సరైన శ్రద్ధ తీసుకొంటారు అని చెప్పడము ఎంతైనా ముదావహము.

చిన్నం చంద్రశేఖర్‌రెడ్డి (బి. కాం.) తండ్రి చిన్నం ప్రతాపరామకృష్ణ రెడ్డి, రైల్వే క్వార్టర్ నెం—168—ఎ గుంటి, —అల్. యస్.

దినక భృతి

అర్యా, పదవ తరగతి పబ్లిక్ పరీక్ష పేపర్లను దిద్దుటకు పోవు ఉపాధ్యాయులకు అక్కడ నివశించు దినములకు గాను దినమునకు 6 రూపాయల భృతిని అసిస్టెంటు ఎగ్జామినర్లకును, 20 రు. చీఫ్ ఎగ్జామినర్లకు ప్రభుత్వం వారు ఇచ్చుచున్నారు. 1977 వ సం. మునకు పూర్వము ఉపాధ్యాయులకు దిన భృతి వారి జీతము ప్రకారము చాలా మందికి 6 రూపాయలకన్నా తక్కువగా వచ్చుచుండెడిది. కావున ప్రభుత్వము వారు తాతకమ్మాలను తొలగించి పేపర్లు దిద్దుటకు వచ్చిన అందరికి సమానముగా 6 రూపాయల నిర్ణయించుటలో న్యాయముగా కన్పించినది. కాని 1977 సం. తరువాత చాలా మంది ఉపాధ్యాయులకు వారి జీతమును బట్టి దినభృతి రూపాయ ప్రకారము 10 రూపాయలకు తక్కువ రావటము లేదు. కావున కమిషనర్ గారి ఆర్డరు ప్రకారం అట్టి ఉపాధ్యాయులందరికి 6 రూపాయల ప్రకారము నామమాత్రమే అనుసంధానము. అన్యాయము. కావున పేపర్లను దిద్దుటకు పోవగల ఉపాధ్యాయులకు దినమునకు 12 రూ. మంజూరు చేయుట సమంజసము. అసిస్టెంటు ఎగ్జామినర్లకు 12 రూ. చీఫ్ ఎగ్జామినర్లకు దినమునకు 40రూ. చొప్పున మంజూరు చేయవలసిందిగా అధికారులకు విజ్ఞప్తి.

సి. తిమ్మారెడ్డి, కన్వీనరు, ఆంధ్ర. బి.ఇడి, ప్రథమ శ్రేణి భాషా పండితుల అసోసియేషన్. జమ్మలమడుగు.

బాధ్యులెవరు?

అర్యా, మే ఒకటికి ఇంటర్మీడియట్ పరీక్షలలో పూహించని విధంగా వచ్చిన ప్రశ్నలు విద్యార్థులను విరళలో ముంచాయి. సాధారణంగా ముఖ్యమైన ప్రశ్నలు ఇస్తారని విద్యార్థులు వాటినే చదవటం, కాలేజీలో అధ్యాపకులు వాటినే చెప్పడం అలవాటుపోయింది. కాని ఈసారి మొత్తం ప్రశ్నలు పత్రికలలోముఖ్యమైనవి లేకుండా ఏదో తప్పుగా వచ్చినట్టుగా ఇచ్చారు. ఏదో ఒకటి రెండు తప్ప అన్నీ ఇలాగే లక్షస్మాత్రంగా మార్పు చేశారు. దీంతో అటు సామాన్య విద్యార్థి, ఇటు నగటు విద్యార్థులు అంతా దెబ్బ తిన్నారు.

ఈ అవకతవకలు తెల్సిచేశారో లేక తెలియక చేశారో నాకు అర్థంకాలేదు. ఇది అన్ని తరగతుల విద్యార్థులను మానసికంగా గాయపరిచింది. ఇలాంటి పేపర్ల వల్ల అటు ఫస్టుక్లాసువారికి, ఇటు ఫెయిల్ కాక వీరు మధ్యలో ఇరుక్కుపోతారు. ఈ పరిస్థితి విధానంలో విద్యార్థులు ఇలా కావడానికి బాధ్యులెవరు? వీరి వీమ్మెప్పటికీ ఇలాంటి అవకతవకలు ఇకముందు జరగకుండా అధికారులు జాగ్రత్త వహించకపోతే విద్యార్థుల జీవితాలు పూర్తిగా నాశనం అయ్యే అవకాశాలుంటాయని చెప్పడానికి విచారిస్తున్నాను.

బి. సురేంద్రబాబు, ఇంటర్మీడియట్, ఆదోని కళాశాల, ఆదోని.

ఇంటర్వ్యూ రోజులు

అర్యా, ఉద్యోగార్థులకు ప్రభుత్వము, ప్రయివేటు సంస్థలు ఎంపిక నిమిత్తంగా "ఇంటర్వ్యూ"లు పెడుతుంటాయి. ఈ ఇంటర్వ్యూలు సెలవురోజులలోగాని, లేదా వారాలలోగాని ఏర్పాటు చేసి, అదేరోజులోగా ముగిసేటట్లు చూడడం తప్పనరం. పరీక్షలకు హాజరయ్యేవాండ్లకు, అంతకు ముందే ఏదో ఒక ఉద్యోగంలో ఉన్నవాండ్లకు, లేదా ప్రభుత్వ సంస్థలలోగాని, ప్రయివేటు సంస్థలలోగాని పనులు ఉన్నవాండ్లకు, పని దినాలలో (వర్కింగ్‌డేస్) 'ఇంటర్వ్యూ'లు పెట్టడము వలన ఎంపిక కావడము ఎలాగున్నా, వివరితమైన ఇబ్బందులకు గురికావలసి వస్తున్నది.

అధికారులకు కొంచెము అలోకర్యమయినా, నిరుద్యోగుల పట్ల, నిరుద్యోగుల పట్ల పెనుభూతితో ఆదివారాలలోనూ, సెలవు దినాలలోనూ మాత్రమే "ఇంటర్వ్యూ లను ఏర్పాటు చేయాలనీ, అదేరోజులోగా పూర్తి చేయాలనీ మనవి చేస్తున్నాము.

చిలకపాటి శ్రీమన్నారాయణమూర్తి, దూపాటి వేంకట రమణాచార్యులు, 338, ఐ.ఎస్.టి.డి.కాలనీ, తిరాలా—523155.

కొత్త ఎక్స్‌ప్రెస్

అర్యా, రాబోయే కొద్ది రోజులలో హైదరాబాదునుండి భువనేశ్వర్ (ఒరిస్సా) వరకు ఒక కొత్త ఎక్స్‌ప్రెస్‌ను నడిపించే ప్రయత్నాలలో ఉన్న రైల్వే అధికారులకు మా అభినందనలు తెల్పకుండా ఉండలేము. నడిపించబోయే ఈ కొత్త ఎక్స్‌ప్రెస్‌కు "కోనార్క్ ఎక్స్‌ప్రెస్" అని పేరుపెడితే చాల బాగుంటుంది. ఇక పోతే కొత్తగా తయారు చేయబడిన "డబుల్ డెక్కర్ బోగీని కూడా ఈ కొత్త ఎక్స్‌ప్రెస్‌కు తగిలిస్తారని అని విన్నాము.

ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాదునుండి ఒరిస్సా రాజధాని భువనేశ్వర్ వరకు పోయే ఈ నూతన ఎక్స్‌ప్రెస్‌ను లాండ్రలో పని, దూర ప్రాంతాలకు పోయే ప్రయాణికులకు చక్కని సౌకర్యం కలిగిస్తారని మా కోరిక. హైదరాబాద్ స్టేషన్లలోని ఈ ఎక్స్‌ప్రెస్‌కు రిజర్వేషన్లు ఇచ్చేస్థలాలే దూర ప్రయాణికులకు ప్రయాణం హాయిగా వుంటూ, తక్కువ సంటలలో వారి వూర్లను చేరుకోగలరు. ఈ ఈ నూతన ఎక్స్‌ప్రెస్‌ను జస్టరు చేయకుండా లొంగరలోనే నడిపిస్తారని అనిపిస్తున్నాము.

—న్యాయవాది రమేష్‌బాబు, ఎస్. బి. పి. కాలనీ నెంబరు 8, 1—4—880/2/23, గాంధీనగర్, న్యూ బకారం, హైదరాబాద్.

కంట్రోలురూము తెరవాలి

అర్యా, పట్టుతీరలకు ప్రఖ్యాతిగాంచిన తలూకా కేంద్రమైన ధర్మవరమునందు నేటికి కూడా ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థవారు బస్టాండు నందు కంట్రోలురూము కాని, బస్సుల రాకపోకల వివరాలని ప్రయాణికులకు సౌకర్యము కడు శోచనీయము. ఇందువల్ల ప్రయాణికులు నానా యిబ్బందులకు గురవుతున్నారు. ఒక్కొక్క మారు గంటలు తరబడి వేచియుండవలసి బస్సులు దొరకడము లేదు. రవాణా సంస్థవారు వెంటనే యిక్కడి బస్టాండునందు కంట్రోలు రూము తెరవవలయునని పత్రికా ముఖముగ అభ్యర్థిస్తున్నాను.

పి. కృష్ణమూర్తి, పెండురంగదీక్షి, ధర్మవరము.

మన సినిమాలు

[రు. 10 బహుమతిపొందిన రచన]

ప్రేమికుల పార్కులు

నిజ జీవితంలో ఏ ప్రేమో ప్రేమికులు పార్కుల వెంబడి పాటలు పాడుకుంటూ తిరగరు. ఒక వేళ తిరిగినా ఏ పబ్లిక్ పార్కూ మనం సినిమాల్లో చూస్తున్నట్లుగా నిర్మానుష్యంగా ఉండదు. ఒక వేళ అలా ఉన్నా, పాట పాడుకుంటూ తిరుగబోయే ప్రేమికులు దున్నుడను సూర్యుడే లేరు. పరిణతి అసాధ్యాలనా మన సినిమాల్లో ప్రేమికులను ఇంత లేస్ దాకులో గా ఏలా చిత్రికరిస్తున్నారో మరి?

వై. గంగాధర్, 9—113, ఖుర్రీ, హైదరాబాదు— 500039.

దినఫలం

12-5-78 శుక్రవారం
శక సం 1900 వైశాఖ మాసం 22

మేషం :— అధికారుల వలన జంగ వలసిన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు.

వృషభం :— మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. శుభవార్తా విషయంలో అభివృద్ధిని పొందిస్తారు.

మిథునం :— వృత్తిలో నూతనోత్సాహాలు లభిస్తాయి. బంధుమిత్రులను కల్పుకొంటారు.

కర్కాటకం :— ఫలితం లేని శ్రమకు గురికాగలరు. వ్యయప్రయాసతో వార్తలను వింటారు. ఆరోగ్యం బాగుండదు.

సింహం :— కావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

కన్య :— అధికారుల వలన ఒరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

తుల :— అనుకూలమైన వార్తలను వింటారు. ఆరోగ్యం బాగుంటుంది. అలంకార వస్తువులు కొంటారు.

వృశ్చికం :— వృత్తిలో యోచనీయ విశేషంగా సమస్యలు తగదు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది.

ధనుస్సు :— మీ ఆలోచనలు ప్రయోజనకరంగా ఉంటాయి. విరోధ కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మకరం :— ఇతరుల నిమిత్తం మీరు శ్రమ పొందవలసి వస్తుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

కుంభం :— వృత్తిలో అదాయం బాగుంటుంది. నూతన వ్యవహారాలు లాభించగలవు.

మీనం :— మీ కార్యక్రమాలు అదనుగా కడుతుంటాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి.

-మహేష్.

సంగ్రహ వార్తలు

ఇలెందులో దేశోద్ధారక జయంతి

ఖమ్మం జిల్లా ఇల్లెందులోని తాలూకా సహకార కేంద్రములో దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు గారి జయంతి పోగా మిగిలిన వృద్ధులైనా పింఛను కన్నే సందర్భముగా బహిరంగ సభ జరిగినది. శ్రీ వి. ఎల్. నరసింహారావుగారు సహకారేశమునకు అధ్యక్షత వహించిరి. డాక్టరు డి. గోపాలకృష్ణమూర్తి, శిక్షణాధికారి సి. హెచ్. పూర్ణచంద్రరావు, టి. కృష్ణప్రసాద్, యర్రారాము లు, ఏర్రా వెంకటగోపాలరావు శ్రీ నాగేశ్వరరావు పంతులు గారి గుణగణాలను వివరించుతూ, ఆంధ్రప్రత్యేక స్థాపించి, ప్రజల విజ్ఞానము భౌతికాభివృద్ధికి తోడ్పడుటలోను దానధర్మాలలో, ప్రత్యేక రాష్ట్ర సముపార్జనలోను ఎనలేని కృషి చేసిన మహనీయుడుగా తెలిపిరు. మహోన్నతిని అనుసరించి, స్వాతంత్ర్య పోరాటానికి అంకితమైన త్యాగిగా అభివర్ణించారు. సాహిత్యం, కళలు, సంఘ సంస్కరణ, స్వాతంత్ర్య పోరాటాలకు చేసిన సేవకు మార్గాలు దేశోద్ధారకుడనే బిరుదు వహించారని తెలిపిరి. తాలూకా పౌరసంబంధ శాఖాధికారి శ్రీ వి. రామారావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసినది.

గుత్తి

ఇటీవల గుత్తి సమితి కార్యాలయంలో జరిగిన కోఆర్డినేషన్ కమిటీ సమావేశానికి బి. డి. ఒ. శ్రీ ఎ. రంగనాథన్, సమితి విద్యా విస్తరణాధికారి శ్రీ ప్రకాశరావు, ఉపాధ్యాయుల ప్రతినిధులుగా శ్రీ బత్తుల వెంకటరామిరెడ్డి, కార్యదర్శి శ్రీ కె. నాగేశ్వరరావు, జిల్లా కోఆప్షన్ మెంబరు శ్రీ ఎజికెల్, పెమిడి సెంబరు ఉపాధ్యాయుల తరఫున అధ్యక్ష కార్యదర్శులు శ్రీ బి. వోబిరెడ్డి, శ్రీ కె. కోదండరామయ్య చర్చలలో పాల్గొనినారు.

హిందూపూర్

అనంతపురం జిల్లా పెనుకొండ తాలూకా బుక్కపట్నం సమీపాన గల జానకంపల్లెలో సంభవించిన అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన పేదప్రజలకు హిందూపురం రోటరీ క్లబ్ సహకారంతో రొటేరియన్లు తమ బచ్చిక విరాళములను తిండిగింజలు, గుడ్డలు అగ్ని బాధితులకు యివ్వడానికి క్లబ్ ప్రెసిడెంట్ శ్రీ టి. ఎస్. ఇజుప్రకాశ్ అధ్యక్షతన సంసిద్ధులయ్యారు. అక్కడికక్కడే విరాళములు వసూలు అయినవి.

రాయదుర్గం

అనంతపురం జిల్లా రాయదుర్గం తాలూకా నేత్రపల్లి గ్రామంలో యిటీవల వయోజన విద్యాకేంద్రానికి రాయదుర్గం బి. డి. వో. శ్రీ జి. పెండురంగం లాంఛనంగా ప్రారంభోత్సవము గావించారు. గ్రామ కర్షకుడు శ్రీ పురుషోత్తమరావు యీ కార్యక్రమానికి అధ్యక్షత గావించారు. స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ మధుసూదనరావు స్వాగతము పలికారు.

అనంతపురం నెహ్రూ యువక కేంద్ర యూత్ కోఆర్డినేటరు శ్రీ పి. ఎస్. నీలకంఠన్ యిటీవల నేత్రపల్లి గ్రామానికి యీ వయోజన విద్యాకేం

జంటనగరాలలో సినిమాలు

తెలుగు : దొంగల దోపిడీ—శాంతి, పెద్ద కొడుకు, రీగల్, కపిల్, శ్రీదేవి, శోభన. దొరతనపుశిక్షపుత్రులు—శారద. యువజగల—జగతి. కాలాంతకులు—జనంత్, మీరా, అజంతా. బొమ్మరిల్లు—సాగర్, చిత్రాంగదుడి రంగమ్మ—దిలక్, రాజేశ్వర్. ఎదురులేనివుపిసి—సంగం. పంచిబాబా యి—సుదర్శన్ 70, మూర్తి—వోబుల్. నీతావాలక్ష్మి—వెంకటేశ్వ, పెలెక్ట్. చిలిపి కృష్ణుడు— విజయలక్ష్మి, అల్లూరి సీతారామరాజు—న్యూక్లి. పకెంటి గోపి—సుదర్శన్ 35, మినర్వా. విచిత్రజీవితం—సుభాషి. ఆక్సిడ్ సిటీ అనార్కిలి—తారకరామ అప్పుడప్పుడు సినిమా—అప్పర.

హింది : చోర్‌మచాయే పసి—ఆలోక్, స్కైలైన్, అశ్వ, స్వప్న, నటరాజ. చోర్ మచాయి పోలీ—నవ్‌రంగ్. త్రిశూల్—రామకృష్ణ 70, శామ్, అల్కా, ప్రశాంత్. జ—ఇమాన్—జ్రీలాండ్. దాకూ మంగల్‌సింగ్ రహస్యపులీ. అప్పనస్—విక్రాంతి. గంగా కి బెగండ్—ప్రకాష్. నయాజమానా—దిల్ షిడ్, దర్బార్—ఎత, సుధ. హమ్ కిసీసే కంనహీ—రాయల్, శ్రీకాయి. సంగ్రామ్—పెలెక్. అగ్—కల్పన. డ్రాగన్‌పపి జోయిగా కున్‌భాయి—రామకృష్ణ 35. చే—పరల్ —జవృద్, స్టాజ్.

మలయాళం: శివతాండవం—న్యూటోపుపుస్

ఇంగ్లీషు : డాక్టర్ దోలిటిల్—రిజర్వ్ ది మార్నింగ్ కాంట్రాక్ట్— శ్రీనివాస35 వైట్‌మూన్స్—టవోలి. ది డర్టీ డజన్—పంగీత.

ఉదయం సినిమాలు

తెలుగు : అపూర్వ చింతామణి—అంజలి. అన్నదమ్ముల అనుబంధం—రజపత్రామాల్. లక్ష్మీచేసి వచ్చుకూడు—సుదర్శన్—35. పేద లేఖలు—మహేశ్వర్. పంచి చెడు—సుభాష్. దొరికితే దొంగలు—దిలక్. బొమ్మరిల్లు—సుదర్శన్ 70. చరిత్ర హీనులు—వెంకటేశ్వ, చిత్రాంగ.

హింది :రజనిగంధ—సంగీత్. ఇంటర్‌పోల్—విక్రాంతి. పహేలీ—రాయల్. బంగ్లాపోలీ—పవర్‌రంగ్.

నుంగాలీ : దగా సాగర్.

కన్నడ : ఛవ—దిల్‌షిడ్.

మలయాళం: శివతాండవం—అజంత. అమెనమధుర రాత్రులు—శ్రీనివాస—35.

తమిళం : ఆరు పుష్పంగల్—ప్రకాశ్. ఆడు పులిఆటకు—నటరాజ.

వభలు-సమావేశాలు

ఎ. జ. ఆఫీసు తెలుగునాటక సమితి రంగస్థల ఆవరణలో నేటి సాయంత్రం 6—30 గంటల నుండి 'సిప్పిచ్చింది. 'పదరికి సన్మానం 'చావు నడిపే జీవితం 'సమాగమోయిన దెవుడు నాటికల ప్రదర్శన జరుగుతుంది.

నేటి సాయంత్రం 6—30 గంటలకు బంజారా కార్నర్ సాహితీ శ్రీ వి. కృష్ణరాగం అధ్యక్షతన డా. బి. ఆర్. అంబేద్కర్ 87వ జన్మదినోత్సవాలు జరుగుతాయి.

నేటి సాయంకాలం 6—30 గంటలకు రవీంద్ర భారతిలో శ్రీ కె. సుబ్రహ్మణ్యనాయుడు దంపతుల పుత్రిక కుమారి కవితా రాణి, నృత్యాంజలి ప్రదర్శన జరుగుతుంది. వైద్య శాఖమంత్రి శ్రీ ఎ. సుదన్ మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొంటారు.

రాజ్యసభ సిఫార్సు పైలోక్‌సభలో ప్రతిపక్షాలకు తొలి విజయం: ప్రభుత్వానికి తుది గెలుపు

న్యూఢిల్లీ, మే 11: బొగ్గు, విద్యుత్‌పై ఎక్సయిజుసుంకం విధించే నిబంధన ఆర్థిక బిల్లునుండి తొలగించాలనే రాజ్యసభ సిఫార్సుపై లోక్‌సభలో నేడు ప్రతిపక్షం వారికి విజయం లభించింది. కానీ అది క్షణికమే అయింది. తరువాత ప్రభుత్వపక్షమే నెగ్గింది.

వోటింగుతో వోటు తీసుకోగా ఫలితము ప్రభుత్వానికి వ్యతిరేకంగావుందని ప్రకటించగానే ప్రతిపక్షాలవారు పెద్దగా హర్షధ్వనులు చేశారు. ఆ వెంటనే ప్రభుత్వపక్షంవారు వోటింగ్ జరగాలన్నారు. వోటింగ్ జరిగింది. సభవారు 161—86 వోట్లు చేడతో రాజ్యసభ సిఫార్సును తిరస్కరించారు.

ఈ సిఫార్సును ఆమోదింపజేయడానికి ప్రతిపక్షాలన్నీ ఏకమయ్యాయి. అయినా మొదటి విడత బలాబలాలు తేల్చుకోవడంలో జనతా ప్రభుత్వమే నెగ్గింది.

ప్రతిపక్షం సభ్యులకు చూపవద్దనీ, సమాన్య ప్రజలను దృష్టిలో ఈ సుంకాల మినహాయింపు పునఃపరిశీలించాలని అన్నిపార్టీలకు చెందిన ప్రతిపక్ష సభ్యులు ఆర్థికమంత్రికి విజ్ఞప్తి చేశారు.

అయితే ఆర్థికమంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్ సభవారు సహకరించుకోగా వ్యవహరించి సుంకాలను అంగీకరించాలన్నారు. బొగ్గు, విద్యుత్‌రంగాలలో పెద్ద ఎత్తున పెట్టుబడి వ్యయం చేయవలసివస్తుందనీ, అందుకు పెద్దగా ద్రవ్యాధారాలను చూచుకోవలసి వుంటుందని ఆర్థికస్థితి పాధనకు క్రమ ఒక్కటీ ఏదో కొంత చేర్చింపవలసి వుంటుందనీ, సామాన్య ప్రజలపై ఈ సుంకాల భారం తక్కువే గానే వుంటుందని ఆయన అన్నారు.

ఈ సుంకాలవల్ల విద్యుత్, బొగ్గు ధరల పెరుగుదల స్వల్పంగానే వుంటుందని ఆయన పలువారాల్ల ఉద్గాటించారు.

రాజ్యసభ సిఫార్సుల దృష్ట్యా ఈ సుంకాలను గురించి కేంద్ర ప్రభుత్వము పునరాలోచన చేయాలని ప్రతిపక్ష నాయకులు శ్రీ స్టీఫెన్ కోరారు. గుడ్డగాగాని, ఏక పక్షంగాగాని రాజ్యసభ ఈ సుంకాలను వదలి వేయమని సూచించిందని ఎన్నిసార్లు చెప్పారు. ప్రభుత్వము ప్రతిష్ఠకోసం ప్రకులాడరాదు. లదేనినా రాజ్యసభ సిఫార్సును వ్యతిరేకించరాదు. ఈ సుంకాల ప్రతిపాదనకు అర్థికాంశములోపాటు రాజకీయాంశము కూడా వుంది. విద్యుత్‌పై సుంకం విధింపుదాన్యాగ తీర్మాన రాష్ట్రాలకు కేటాయించిన రంగంలో దురాక్రమణ జరపడమే అవుతుంది. రాష్ట్రాలను అవి తెగింపుకు పూనుకునే స్థితికి తెస్తుంది. కేంద్ర—రాష్ట్ర సంబంధాలపై దని ప్రభావము వ్యతిరేకంగా వుండి తుదకు వినాశకర ఫలితాలకు దారితీస్తుందని శ్రీ స్టీఫెన్ అన్నారు. ఈ సుంకాలవల్ల వుల్లున్న సమస్యా తీవ్రతపైన రాజకీయ పరిణామాలను గురించి ఆలోచించవలసిందిగా ఆయన ఆర్థికమంత్రిని కోరారు. రాజ్యసభ తన బలంతో విక్షణా రహితంగా ఏమీ యీ సిఫార్సు చేయలేదు. బాగా ఆలోచించి, దర్పంచే చేసింది. లేకుంటే అది ఈ రెండు సుంకాలనే ఎందుకు వేరెత్తి చూపుతుంది. చాలా ద్రవ్య సంబంధమైన దృష్టి విషయంలో అభిప్రాయభేదాలలో ప్రభుత్వం వారు తమ వ్యతిరేకతను చెప్పివున్నారు కదా? అని శ్రీ స్టీఫెన్ అన్నారు.

శ్రీ జ. ఎం. జనతీవాలా కూడా ప్రభుత్వము ప్రతిష్ఠకోసం ప్రకులాడరాదని విజ్ఞప్తి చేశారు. సుంకాలు ధరలు పెంచుతాయని, వాటివల్ల చిన్న పరిశ్రమలు, పరిశ్రమ ప్రజలు దెబ్బతినడం జరుగుతుందని అన్నారు. ఈ రెండు సుంకాల విధింపు రాష్ట్రం లన్నీ కాథికారాలపై దాడి జరుపడమేనని, రాష్ట్రాలలో పోరు విధానమును అనుసరించడం వాంఛనీయంకాదని తమ అన్నారు.

శ్రీ టి. ఏ. పయి ఆర్థికమంత్రి వాదాలు చాలా బలంగా, అసంగతంగా వున్నాయన్నారు. బొగ్గు, విద్యుత్‌రంగాలలో పెట్టుబడికి ప్రభుత్వము ద్రవ్యాధారాలను కనుగొనవలసి వుంటే, పరోక్షంగా, దొంగచాటుగా భారము నెంపడంకు ప్రయత్నించడానికి బదులు బొగ్గు భారము పెంచవలసిందిగా బరిగ్గు గనుం అధారిటిని కోరి వుండవలసిం దన్నారు. బొగ్గుపై పన్ను విధింపు వల్ల ఒక్క రైల్వేలకనే రు. 19 కోట్లు దాకా అదనంగా భారం పడుతుందన్నారు.

శ్రీమతి పర్వతి కృష్ణన్ (సి. పి. ఐ.) రాజ్యసభ సిఫార్సును కొడవిని పెట్టారని అన్నారు. శ్రీ పసంతసాథే మాట్లాడుతూ పెద్ద పరిశ్రమలకు సుంకమునుండి మినహాయింపు యిస్తూ, జనతా ప్రభుత్వం పెద్దగా ఉద్ధరిస్తామని చెప్పుకునే లక్షు పరిశ్రమలను ఈ అదనపు భారాన్ని వేయడం విచిత్రంగా వుందన్నారు. శ్రీ సోపనాథ్ చటర్జీ, సోషలిస్టు కాంగ్రెసుమంత్రి శ్రీ వి. పి. జార్జి కూడా చర్చలో పాల్గొన్నారు.

ప్రతిపక్షంవారి అభ్యంతరాలకు సమాధానమిస్తూ, ప్రతిపక్ష నాయకుడు శ్రీ స్టీఫెన్ రాజ్యసభ ఈ రెండు సుంకాలనే వేలెత్తి చూపించినటట్టాన్ని శ్రీ పటేల్ సమాధి చేశారు. రాజ్యసభ పంపిన వన్నును, 5 శాతం సర్‌టాక్సును కూడా వదలివేయాలని కోరిందని, అయితే యిది దాని సిఫార్సులో లేదని ఆర్థిక మంత్రి అన్నారు. బొగ్గు, విద్యుత్‌పై విధించిన పన్నులను ఉపసంహరించుకుంటే దాని ఫలితాలు భయంకరంగా వుంటాయన్నారు.



లాడిపత్రి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో రైతుల నిశ్శాంతి భవనానికి జువ్వలిపరిశ్రమశాఖ మంత్రి శ్రీ పి.వి. నాదరి ఇటీవల ప్రారంభోత్సవం చేసిన దృశ్యం. చిత్రంలో వెనుకవున్నవారు శ్రీ డి. వెంకటరెడ్డి, శ్రీ డి. పుల్లయ్య (ఎం.పి.) అధ్యక్షతను జరిగిన సభలో సర్వశ్రీ డి. వెంకటరెడ్డి (ఎం.ఎల్.ఎ.), జి. అనంతరెడ్డి (పి. ఎల్. ఎ) ఉపన్యసించారు. కమిటి అధ్యక్షులు శ్రీ కె. సత్యనారాయణ వినతిపత్రం సమర్పించారు.

కాంగ్రెసు (ఐ) కి ప్రథమశత్రువు జనతాపార్టీ -తిర్యుడే

అకోలా, మే 11: కాంగ్రెస్ (ఐ) కు అన్ని వైపుల నుండి ప్రమాదకర పరిస్థితి నిర్మ డించబడి, ప్రముఖంగా ఇది కాంగ్రెసు (ఐ) కు ప్రబల ప్రథమ శత్రువయిన జనతాపార్టీ నుండి ఉంటే ఎక్కువ ఉంటుందని శాంతి యుత పోరాటానికి సిద్ధంకావాలని మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ నా. జి. తిర్యుడే కాంగ్రెసు (ఐ) కార్యకర్తల సమావేశంలో మంగళవారం నాడు ఇక్కడ అన్నారు.

ఇటీవల యు. పి. వన్నికల ఫలితాలు కాంగ్రెసు (ఐ) కి అనుకూలంగా ఉండటంబట్టి జనతాపార్టీ శ్రీమతి గాంధిని నిర్మూలించాలనే తీవ్ర ఉద్యమం చేస్తుందని ఆయన అన్నారు.

శ్రీ స్వర్ణసింగ్ నాయకత్వంలోని కాంగ్రెస్ అభ్యర్థులు డిపాజిట్లులను కూడా కోల్పోతున్నారని, అయినా కాంగ్రెస్ (ఐ) తలపులు తెరచే ఉంటాయని, ఎవరు ఎప్పుడు వచ్చినా గౌరవంతో ఆలింగనం ఇస్తామని ఆయన చెప్పారు.

అధికారదుర్వినియోగం జరిపినవారిపై అంక్షలు: లోక్‌సభలో బాసు తీర్మానం

న్యూఢిల్లీ, మే 11 ఎవరైనా అధికారాన్ని దుర్వినియోగపరచినట్లు న్యాయస్థానం కాని, విచారణసంఘంగాని నిరూపిస్తే ఆ వ్యక్తి ఎన్నికల్లో పోటీచేయడాన్ని, అధికారపదవులు స్వీకరించడాన్ని నిషేధించాలని మూడున్నూ లోకు ప్రతిపాదించిన తీర్మానంపై ప్రస్తుతపార్లమెంటు సమావేశంలోనే చర్చకు ఎనుదుం కిటాయించాలని మార్క్సిస్టు పార్టీసభ్యుడు శ్రీ జ్యోతిర్మయిబసు లోక్‌సభలో కోరారు.

ప్రజాప్రాతినిధ్యచట్టం సవరించడంద్వారా ఈ నిషేధం అమలుచేయాలని శ్రీ బసు ఈ తీర్మానం సూచించారు.

స్పీకర్ శ్రీ కె. యస్. పెద్దా శ్రీ బసు కోరికకు అంగీకరించారు.

ప్రభుత్వ బంగారు విక్రయ విధానంపై ఎం.పి.ల విమర్శ

న్యూఢిల్లీ, మే 11: బంగారు విక్రయం విషయంలో ప్రభుత్వవిధానాన్ని ఆర్థికమంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్ సమర్థించారు. ఆ విధానాన్ని ఆర్థికమంత్రి సమర్థించారు. ఆ విధానాన్ని ఆర్థికమంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్

డ్రైవింగ్

లారీ, అంబాసిడర్ కారు, జీపు, డ్రైవింగ్ మరియు మెకానిజం నేర్పి వెంటనే లైసెన్సు యివ్వబడును. వివరములకు 1రూ. వంపుగలరు.
A.P.T.T. College (Recognised)
Arendelpet, 6th line, Guntur-2

వేసవిలో చల్లదనం కల్పించే అపూర్వ కానుక!



రవి ఫ్యాన్స్
ఆకర్షణీయమైన రంగులలో పేరొందిన ఫ్యాన్‌డీలర్లందరి వద్ద లభించును
ఆంధ్రప్రదేశ్‌కు ఏజంట్లు:
ప్రదీప్ ఏజన్సీస్
23-6-974, సోలిలింగ, హైదరాబాదు
ఫోన్: 43097/45335

విజయవంతమయిన
9 వ సంయుక్త వారం!
రోజూ 3 ఆటలు 2.30, 6.15, 9.30

శ్రీలక్ష్మీ పిక్చర్స్
మంచిబాబాయ్

సుదర్శన్ 70ఎంఎం.
(సి/సి— హైదరాబాద్)
నవీన్ (వరంగల్) వెంకటలక్ష్మి (ఖమ్మం)
పిక్చర్ ప్యాలెస్ (నిజామాబాద్) శకుంతల (మిర్యాలగూడ)

అడ్వాన్సు బుకింగ్: అన్ని థియేటర్లలోను రోజూ ఉ. 11 నుండి మ. 1 గం. వరకు & సా. 4 గం. నుండి 6 గం. వరకు కలదు.

బొమ్మరిల్లు బొమ్మలు-1

పెంకుటింటి పెద్ద శ్రీరామచంద్రుడు!
అతడు మాట చెప్పనిదే గదిలోకయినా గాలిరాదు!!
ఇంటిల్లిపాదికీ కంటి వెలుగై కొవ్వొత్తిలా కరిగిపోయాడు!
బొమ్మరిల్లు చెదిరిపోయిందా? కన్నకలలు కల్లలయ్యాయా? చూడండి!
క్లాస్ ఫ్యామిలీ అర్టు ప్రొడక్షన్స్
బొమ్మరిల్లు
నిర్మాత: మాగంటి రవీంద్రనాథ్ చౌదరి
సమర్పకత్వం: బాబ్జీచంద్ర
నిర్మాణత: విజయబాబాబాబు
లక్ష్మీఫిలిమ్స్

వాతావరణాన్ని కలుషితం చేసే పరిశ్రమలకు చెన్నారెడ్డి హెచ్చరిక

విశాఖపట్నం, మే 11: నీటిని వాతావరణాన్ని కలుషితం చేస్తున్న పరిశ్రమలకు విద్యుత్ సరఫరా లగ్గిస్తామని ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి మంగళవారం ఇక్కడ ప్రకటించారు. జిల్లా అధికారులు, బాంకుల ప్రతినిధుల సమావేశంలో ఆయన ప్రసంగించారు.

అనకాపల్లి చక్కెర ఫ్యాక్టరీ, హిందూస్థాన్ పాలిమర్స్, జంక్ షుగ్ కర్మాగారాల వల్ల నీరు, వాతావరణం— రెండూ కలుషితం అవుతున్నందుకు ఆయన ఎవరం వెల్లడించారు. నీరు, వాతావరణం కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకుని, కర్మాగారం నుంచి వెలువడే మురికినీటిని వేరుపాలికి తరలించేందుకుగాను అనకాపల్లి చక్కెర ఫ్యాక్టరీకి రు. 2 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. రాష్ట్ర కాలుష్య నివారణమండలికి వైర్‌లెస్ సందేశం పంపి వెంటనే బుధవారం ఇక్కడికి రప్పించమని, ఇక్కడి వాతావరణ కాలుష్య నివారణకు తీసుకోదగు చర్యలు పరిశీలించమని వారిని కోరవలసిందిగా అధికారులను ఆదేశించారు.

కాలంతో పాటు తమ వైఖరి మార్చుకుని బాంకులు నష్టపోతున్న రైతులకు బకాయిదార్లందరికీ బుణాలు ఇవ్వకపోవడం పట్ల తమ నిరుత్సాహాన్ని ముఖ్యమంత్రి ప్రకటించారు.

తగినన్ని బాంకు బ్రాంచీలు, సిబ్బంది, వాహనాలు లేక బుణాలు ఎక్కువగా ఇవ్వలేకపోతున్నామని, డబ్బుకు కొరతలేదని బాంకు ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. తమ బాంకు రు. 28 కోట్లను బుణాల క్రింద మంజూరుచేయగలదని స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధి తెలియజేశారు. బాంకు అధికారులు నిర్మాణాత్మక వైఖరి వహించి గ్రామాలను దత్తత చేసుకోవాలని ముఖ్యమంత్రి కోరారు. (స్వ. వి.)

ముగ్గురి సజీవ దహనం

మోంఘీర్, మే 11: మోంఘీర్ జిల్లాలో ఒక గ్రామం వారు మరొక గ్రామంపై దాడి జరిపి 100 ఇళ్లను తగులబెట్టారు. ఫలితంగా ఇద్దరు పిల్లలు మరొక వ్యక్తి సజీవంగా దహనమై పోయారు.

జిల్లా మేజిస్ట్రేటు ఆ గ్రామానికి వెళ్లి చూచారు. ఈ సంఘర్షణలో పారిజను దెవ్వడూలేదు. ఈ సంఘటనకు రిజర్వేషన్ తగాదాకు ఎటువంటి సంబంధమూలేదని ఆయన అన్నారు. ఘర్షణ పడిన రెండు గ్రామాల వారు అగ్రకులాలవారేనన్నారు. ఇంతవరకు 7 మందిని అరెస్టు చేశారు.

చేతన్‌పోలా గ్రామ ప్రజలు తమ పొలాల్లోని పైర్లను నాశనం చేశారని కుతడ గ్రామ ప్రజలు ఆరోపించారు.

భారత్‌తో ఆఫ్ఘనిస్తాన్ స్నేహసంబంధాల విస్తరణ

న్యూఢిల్లీ, మే 11: భారత్‌తో స్నేహసంబంధాల విస్తరణ విధానాన్ని తమ ప్రభుత్వం అనుసరిస్తుందని ఆఫ్ఘనిస్తాన్ నూతన అధ్యక్షుడు శ్రీ నూర్ మహమ్మద్ తరక్కీ ఆఫ్ఘనిస్తాన్ ప్రజల నుద్దేశించి చేసిన ప్రసంగంలో తెలియజేశారు.

తమ ప్రభుత్వము అనేక సిద్ధాంత అతీత నిదానమును, శాంతియుత సహజీవన నిదానమును అనుసరిస్తుందని ఆయన చెప్పారు. రష్యా, ఇరాక్, పాకిస్తాన్ చైనాతోనూ పొరుగు దేశాలన్నిటితో స్నేహ, సహకార సంబంధాలను నూతన ప్రభుత్వం పెంపొందిస్తుందని, స్వయం నిర్ణయాధికార ప్రాతిపదికపై పాకిస్తాన్‌తో పంచ్‌షీలపుల ద్వారా ఫలితాలు, బెలూచీల సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తుందని శ్రీ తరక్కీ చెప్పారు.

దేశంలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు వివిధ తరగతుల ప్రజల ఆర్థిక కోర్కెలను తీర్చేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు.

ఆర్. టి. సి. అధికారులకు విజ్ఞప్తి

హైదరాబాదు, మే 11: ఖమ్మంమీదుగా కాకినాడ, హైదరాబాదు మధ్య నడుపబడే ఆర్. టి. సి. బస్సులవల్ల ప్రయాణికులకు సౌకర్యం కల్గుటంలేదని, దూర ప్రాంతాలకు పయనించే ప్రయాణికుల సౌకర్యార్థంమాత్రమే ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులను ప్రవేశపెట్టడానికి సత్వర చర్యలు గైకొనవలసిందిగా ఆర్. టి. సి. అధికారులకు శాసనసభ్యుడు శ్రీ మల్లాదిస్వామి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

సుందర్‌లాల్ నహాటా సమర్పణలో
శ్రీ
శ్రీకాంత్ పిక్చర్స్

ఏజెంట్ గోపి
దర్శకత్వం: కే. యస్ ఆర్ దాస్ నిర్మాత: శ్రీకాంత్ నహాటా
తాతినేని శ్రీకాంత్ సమర్పణ
శ్రీకాంత్ లోగో

కృష్ణ సమరిందు
శ్రీపద్మావతీ పిక్చర్స్



నేడే ఉదయంతరాత్రి విడుదల!
టెక్నోవిజన్ ఈస్ట్‌మన్ కలర్
కథ, మాటలు: ఆదుర్తి నరసింహమూర్తి
సంగీతం: సత్యం
ఫొటోగ్రఫీ: పుష్పలగోపీకృష్ణ
కళ: కే. రామలింగేశ్వరరావు
ఎడిటింగ్: కోటగిరి గోపాలరావు
త్రివిధ సినిమ్స్
నవభారత్ సినిమ్స్ ఉషాసినిమ్స్
నిర్మాత: ఉప్పలపాటి సూర్యనారాయణబాబు
దర్శకత్వం: ఎం. మల్లికార్జునరావు
VEEKAY
★ పశ్చిమ గోదావరి జిల్లా: ఉమ పిక్చర్స్, ఏలూరు. ★ నెల్లూరు జిల్లా: సుందరం మూవీస్. ★ గుంటూరు జిల్లా: శ్రీనివాస పిక్చర్స్. ★ మైసూరు: N. Y. K. కంబైన్స్.